RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 131 పేజీలు: 08శనివారం25అక్టోబర్2025



# మంటల్లో ప్రాణాలు..

## కర్నూలు బస్సు యాక్సిడెంట్..

### పరిహారాన్ని ప్రకటించిన తెలంగాణ సర్కార్

ప్రజా గొంతుక డెస్క్ కర్నూలు జిల్లాలో వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ప్రమాదంలో చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ప్రకటించింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రమాదంలో చనిపోయిన రాష్ట్ర పౌరులకు ప్రభుత్వం 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. కర్నూల్ బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 2 లక్షల రూపాయలు అందజేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.





## శోకంలో కుటుంబాలు

ప్రజా గొంతుక డెస్క్ కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో బాధితులది ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ. విపత్కర పరిస్థితి నుంచి బయటపడ్డ క్షతగాత్రులు, ప్రత్యక్ష సాక్షులు ప్రమాదం జరిగిన తీరు, బయటపడే వరకు అనుభవించిన మానసిక క్షోభను తల్చుకుని విలపిస్తున్నారు. మంటల్లో చిక్కుకున్న వాళ్లు చేసిన హాహాకారాలను గుర్తుచేసుకుని ఉలిక్కి పడుతున్నారు. త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డవాళ్లు గాయాలతో చికిత్స పొందుతున్నారు. మరణించిన వాళ్ల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదం నుంచి బయటపడి తోటి ప్రయాణికులకు సాయం చేసిన వారు కొందరైతే.. ఆ దారిలో వెళ్తూ చలించిపోయి ఆపన్న హస్తం అందించిన వారు మరికొందరు. ప్రమాదం జరిగినప్పుడు హైమా అనే ఓ మహిళ ముందుగా పోలీసులకు సమాచారం అందించడం కీలకంగా మారింది. అలాగే కారులో వెళ్తున్న మరో వ్యక్తిమంటల్లో చిక్కున్న బస్సును చూసి ఆగిపోయాడు. క్షతగాత్రులను 10 మందిని తన కారులోనే దవాఖానకు తరలించి మానవత్వాన్ని చాటుకున్నాడు.

## 15 నెలల్లో వెయ్యిఎకరాలు కాపాడాం

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వ భూములు, పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను పరిరక్షించుకోవాల్సిన అవసరంపై ప్రజల్లో ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చిందని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ చెప్పారు. హైడ్రా ఏర్పాటు చేసి ఏడాది దాటి 3 నెలల వ్యవధిలో 1000 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామన్నారు.






## ప్రపంచంలోనే నెంబర్ 1 గా

# తెలుగు జాతి

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ 1 గా తయారవుతుందని అన్నారు."తెలుగు జాతికి తిరుగే లేదు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ 1 గా తయారవుతుంది. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా తెలుగు ప్రజలు ఉన్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షించాను. 30 ఏళ్ల ముందు ఐటీని ప్రోత్సహించాను. తెలుగు వాళ్లు ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచం అంతా రాణిస్తున్నారు. సత్యనాదెళ్ల లాంటి తెలుగు వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.గల్ఫ్ దేశాల నుంచి మీరు తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోంది.అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# జాగృతి జనం బాట

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టనున్న జనం బాట (ఈ నెల 25) నేటి నుంచి ప్రారంభం కాబోతుంది. నిజామాబాద్ జిల్లాలో ఆమె మొదటి రోజు జనం బాట యాత్ర చేపట్టనున్నారు.వరుసగా నాలుగు నెలలపాటు కవిత ప్రజల్లోనూ ఉంటూ ఈ యాత్ర చేయనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర, జిల్లాలు, అనుబంధ విభాగాల నూతన కార్యవర్గాలను కవిత శుక్రవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని తెలిపారు.



# కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి

ప్రజా గొంతుక డెస్క్ పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు.పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం25అక్టోబర్2025

# కర్నూలులో బస్సు ప్రమాదంపై బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డి నేటర్ నాగు నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- కర్నూలు జిల్లా పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని రేపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారుజామున అగ్నికి ఆహుతయై 20 మందికి పైగా సజీవదహనమై మరణించిన ఘటనపై బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిపట్ల ఆయన గాఢ సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు.నాగు నాయక్ విడుదల చేసిన ప్రకటనలో "హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై ఇరవై మందికి పైగా దుర్మరణం చెందటం తీవ్ర విచారకరం. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను." అని పేర్కొన్నారు. అలాగే, ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.





## ఎ.ఐ.బి.ఎస్.ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులుగా లావుడ్య బాలాజీ నాయక్, పాతులోతు నాగు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- ఎ.ఐ.బి.ఎస్.ఎస్ సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులుగా లావుడ్య బాలాజీ నాయక్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా పాతులోతు నాగు నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, సామాజిక సేవకులు ఇద్దరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కొత్తగా ఎన్నికైన నాయకులు యువత సమస్యల పరిష్కారానికి, సంఘ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తామని వెల్లడించారు. సూర్యాపేట జిల్లాలో ఎ.ఐ.బి.ఎస్.ఎస్ బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి పనిచేస్తామని వారు తెలిపారు.

# ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో గొల్లపల్లి జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు హాజరై , పోలీస్ స్టేషన్లో గల ఎస్ హెచ్ ఓ ఆఫీస్ ,రిసెప్షన్ సెంటర్, లాకప్, బిల్ ఆఫ్ ఏ ఆర్ ఎం వి హెచ్ ఎఫ్ సెట్ మరియు డయల్ 100 పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గారు




మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, అందరూ ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించినారు. ఇట్టి ఓపెన్ హౌస్ కార్యక్రమానికి జెడ్ హెచ్ పి ఎస్ గర్ల్స్ హై స్కూల్ కు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు పోలీస్ సిబ్బంది హాజరైనారు.



# సదర్ సమ్మేళన సంబరాల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సదర్ సమ్మేళనంలో పాల్గొని ప్రదర్శనను విక్షించారు.అనంతరం సదర్ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు వారి ఆచార సంప్రదాయాలతో మాజీ ఎమ్మెల్యే ను సన్మానించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కులవృత్తుల కుటీర పరిశ్రమ అని కొనియాడారు.యాదవ సోదరులు దున్నరాజులను పూజించి పాడి పశు సంపదను సంరక్షించుకొని ప్రతి సంవత్సరం సదర్ సమ్మేళనం జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు.నా బాల్యం నా జీవనం అన్ని కులాలతో ముడిపడిఉందని సదర్ సమ్మేళనంలో గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో లింగం యాదవ్, బాలరాజ్, మోటే శ్రీనివాస్ యాదవ్, నవీన్ కురుమ, శ్రీకాంత్ యాదవ్, సాయి, అశోక్, కిరణ్ యాదవ్, అంజప్ప, రవి, తిరుమలయ్య కాలనీవాసులు యాదవ సంఘ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం,మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.అలాగే సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పేర్కొన్నారు.రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఎవరు చెప్పినా అది తగదు. మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది," అని మంత్రి స్పష్టం చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ అన్నగా నాదే బాధ్యత, అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం సిఐ

జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులు పోలీస్ స్టేషన్లో గల ఎస్ హెచ్ ఓ కార్యాలయం, రిసెప్షన్ సెంటర్, లాకప్, బెల్ ఆఫ్ ఆర్మ్, విహెచ్ఎస్ సెట్, అలాగే డయల్ 100 సేవల




పనితీరును ప్రత్యక్షంగా వీక్షించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనరసింహ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై లు ఉదయకుమార్, రవీందర్, సుమారు 100 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులకు అన్న ప్రదానం

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) వ్యవసాయ కమిటీ మార్కెట్ యార్డ్ చౌటుప్పల్ యందు ఎం జీ ఎఫ్ లయన్ తిరందాసు జగన్ అధ్యక్షతన ఎం జె ఎఫ్ లయన్ కామిశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో రైతులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్ అదేవిధంగా లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ చార్టెడ్ ప్రెసిడెంట్ ఎం జే ఎఫ్ లయన్ దాచేపల్లి ప్రకాష్అధ్యక్షులు ఎం జే ఎఫ్ లయన్ తిరందాసు జగన్సెక్రెటరీ ఎం జే ఎఫ్ లయన్ మహమ్మద్ అత్తర్ పాషాట్రెజర్ ఎం జే ఎఫ్ లయన్ సిలువేరు మంగయ్యక్లబ్ ఉపాధ్యక్షుడు ఎం జే ఎఫ్ లయన్ కామిశెట్టి చంద్రశేఖర్ చంద్రశేఖర్ లైన్ డిస్టిక్ సభ్యులు ఎం జే ఎఫ్ లయన్ మొగుడల రమేష్ ఎం జే ఎఫ్ లయన్ ఉప్పు ఆంజనేయులులయన్ నాంపల్లి రమేష్లయన్ సభ్యులు ఎం జే ఎఫ్ లయన్ దేవులపల్లి గోవర్ధన్ రెడ్డి లయన్ కామిశెట్టి భాస్కర్ ఎం జే ఎఫ్ లయన్ దాచేపల్లి శ్రీనివాస్ లయన్ చింతల తిరుమల్ రెడ్డి లయన్ చింతల ప్రభాకర్ రెడ్డి మరియు రైతు సంఘాలు రైతులు వ్యవసాయ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.






## అండర్14 వయసు విభాగంలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన టైమ్ స్కూల్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా :అక్టోబర్:24 అండర్%-%14 చెస్ మరియు బాస్కెట్‌బాల్ విభాగాలలో టైమ్ పాఠశాల విద్యార్థిని ఎం. తన్వి శ్రీ అద్భుత ప్రతిభతో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం.అలాగే బాస్కెట్‌బాల్ బాలుర విభాగంలో టైమ్ పాఠశాల విద్యార్థి ఎం. వివాన్ రెడ్డి విజయం సాధించి, ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ విజయాల సందర్భంగా పాఠశాల యాజమాన్య సభ్యులు మందా నరేందర్ రెడ్డి,కత్తి కోటి రెడ్డి, మందా నర్సి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ వర్షా మేడం, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.వారు మాట్లాడుతూ తన్వి శ్రీ మరియు వివాన్ రెడ్డి క్రీడలపట్ల చూపిన శ్రద్ధ, క్రమశిక్షణ, కృషి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయి" అని తెలిపారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కటారి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఎన్ వి ఆర్ గార్డెన్స్ లో పల్లవి - సాయి తేజ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం గోవిందపల్లె గ్రామంలో శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ లో మహిత ప్రతిమ - శ్రావణ్ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు



# ఇందిరమ్మ రాజ్యంలోనే ఇండ్ల పంపిణీ సాధ్యం

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.జిల్లా నాయకులు,మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లు ముజాహిద్ పూర్ గ్రామంలో బ్యాగరి రాణి శ్రీనివాస్ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ముగ్గు వేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా చంద్ర భూపాల్ రావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పడగల బాలయ్య,ఇందిరమ్మ కమిటీ మెంబర్, మాజీ వార్డు మెంబర్ గుండా బాలకృష్ణయ్య,గ్రామ పార్టీ ఉప అధ్యక్షులు వేముల రాములు, నాయకులు కిన్నరి కిష్టయ్య,చిన్న పులింగ వెంకటేష్,దండు బాలరాజ్, దాసరి శ్రీనివాస్,సుల్తాన్పూర్ రాజు, కారోబార్ యాదయ్య పాల్గొన్నారు.



# నూతన పద్మశాలి సంఘాన్ని

## సన్మానించిన భక్తిరత్న రామకోటి రామరాజు

గజ్వేల్ అక్టోబర్ 24 ( ప్రజా గొంతుక )సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం సభ్యులను శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పుట్టపర్తి సత్య సాయిబాబా మందిరం లో సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఘనంగా సన్మానించి సీతారాముల చిత్ర పఠాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....యువత తలుచుకుంటే సాధించనిది ఏదీ లేదని ఈ సంఘం ఎన్నికలతో చాటి చెప్పారన్నారు. అన్ని రంగాల్లో యువత ముందుండాలన్నారు. కృషి, పట్టుదల ఉంటే విజయం మనదే అన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు బోలిబత్తుల దేవదాసు మాట్లాడుతూ...తనమీద నమ్మకం ఉంచి గెలిపించినందుకు అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. మాకు ఇంతటి ఘన సన్మానం ఏర్పాటు చేసిన రామకోటి రామరాజు కు మేము ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కోట కిషోర్. ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు, కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్, సహాయ కార్యదర్శి పాశికంటి శీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు బాలచంద్రం, రాష్ట్ర సహాయ కార్యదర్శి స్వర్గం రాజేశం, యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు తలకోక్కుల రాజేశం, రాష్ట్ర యువజన సహాయ కార్యదర్శి కుడిక్యాల రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు గాడిపల్లి అనూప్, జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, గజ్వేల్ యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, మార్కండేయ దేవాలయ అధ్యక్షుడు గడ్డమీది ఆంజనేయులు, గజ్వేల్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి హనుమాండ్ల నాగరాజు, యువజన ఉపాధ్యక్షులు సబ్బని చంద్రమౌళి, యువజన సహాయ కార్యదర్శి దేవసాని వాసుదేవ్, షేర్ల నర్సింలు, చిలుక చంద్రమౌళి, ఎడెల్లి మహేందర్, షేర్ల సుధాకర్, ఎడేల్లి విష్ణు, చిలుక పుండరీకం, దార సంతోష్, అక్కారం రవి, వల్లందాస్ సత్యనారాయణ, నల్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలకు ఎంపికైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ ప్రతినిధి రమాపతి రావు గోసేవా విభాగం జగిత్యాల జిల్లా వారు నిర్వహించిన జిల్లా స్థాయి గో విజ్ఞాన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపికైనటువంటి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రాయికల్ విద్యార్థి కొత్తపల్లి శ్రీరామ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అభినందించడం జరిగింది. ఈనెల 26వ తేదీన హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలో పాల్గొని విజయం సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్ ,మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, అలీ రాజా ,నాగరాజు ,తిరుమల, గంగాధర్, వనిత, శివానందం, గంగాధర్ ,యాస్మిన్ ఫాతిమా, పద్మజ ,శ్రీకాంత్, రాము లు ఆకాంక్షించారు



## మక్కల కొనుగోలు పరిమితిని సడలించాలి :

# రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రైతు నాయకులు అధికారులకు,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మక్కల కొనుగోలు ఎకరానికి 18 గంటల పరిమితిని సడలించి 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు ఈ మేరకు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎకరానికి 30 నుండి 35 క్వింటాళ్ల వరకు మక్కలు పండిస్తారు కానీ రాష్ట్ర ప్రభుత్వం మార్కెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఎకరానికి 18 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించారు ఇలాంటి ఆంక్షలు వలన రైతులు మక్కలను దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున రైతులు పండించిన మక్కలను ఎకరానికి 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సుతారి తిరుపతి, బోడగం రాజు,బోడగం రాము,నీలి రాములు,కిరణ్ రెడ్డి,నరేష్,నవీన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో బస్సు ప్రమాదంపైతెలుగుదేశం పార్టీ

## మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు

# పోలే మల్లయ్య తీవ్ర దిగ్భ్రాంతి:

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ:కర్నూలు జిల్లా పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని రేపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారుజామున అగ్నికి ఆహుతయై 20 మందికి పైగా సజీవదహనమై మరణించిన ఘటనపై మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిపట్ల ఆయన గాఢ సంతాపం



తెలియజేస్తూ, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళు న్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై ఇరవై మందికి పైగా దుర్మరణం చెందటం తీవ్ర విచారకరం. మృతుల ఆత్మశాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవునిప్రార్థిస్తున్నాను.” అని పేర్కొన్నారు. అలాగే, ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు.



# భారజాల విశ్రాంత ఉద్యోగి మట్టా కు పాయం పరామర్శ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం శుక్రవారం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/24 పార్టీ విధేయులకు అండగా ఉంటాం. అశ్వాపురం : మండల కేంద్రంలో గల హెవీ వాటర్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగి ఐ ఎన్ టి సి నాయకుడు మట్టా వీరభద్రారెడ్డి గత కొన్ని రోజుల కిత్రం ద్విచక్రవాహన ప్రమాదంలో లో గాయాలపాలయ్యారు, మండల పర్యటన లో భాగంగా శుక్రవారం విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసం కు వెళ్లి పరామర్శించారు, వారి కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, వేముల విజయ్, కోలా శశికాంత్, షారుక్ పాషా, ప్రతాప్, కొమ్ములక్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ప్రజా గొంతుక అక్టోబర్ 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి చంద్రుగొండ:సిపిఐ చంద్రుగొండ మండల సమితి సమావేశం మండల పరిధిలో సీతాయిగూడెం గ్రామములు నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని,ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మం లో డిసెంబర్ 26 న జరుగుతున్న భహిరంగ సభకు ప్రజలంతా ఐక్యంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీ చేస్తుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గార్లపాటి రామనాథం,జడ శ్రీను,మండల కార్యదర్శి బొర్రా కేశవరావు,మండల నాయకులు గంగుల లక్ష్మీనారాయణ,కుర్సం రాములు,సొసైటీ డైరెక్టర్ కనకం ఆంజనేయులు,కీసరి రాఘవలు,బొర్ర నారాయణ,బీరకాయల వెంకటేశ్వర్లు తదితరుల పాల్గొన్నారు.



# కంప్యూటర్ ల్యాబ్ మరియు లైబ్రరీ నీ ప్రారంభించినపినపాకశాసనసభ్యు లు పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లో శుక్రవారం అక్టోబర్ ప్రజా గొంతుక న్యూస్/24 మల్లెల మడుగు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “దాతలు” కాకర్లపూడి రామమూర్తి రాజు మరియు బత్తుల నరసింహారావు వారి కుమారుడు ( ఖమ్మం) వారిచే ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ను ప్రారంభించిన ఎమ్మెల్యే.పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. వసతులు లేని కాలంలో సాధారణ డిగ్రీలో భాగంగా సాంకేతికతను చదువుకొని విదేశాలలో కంప్యూటర్ రంగంలో ఎంతోమంది స్థిరపడటం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో ప్రతిభ ఉండే విద్యార్థులకు ఇటువంటి సౌకర్యాలు అందితే అద్భుతాలు సృష్టిస్థారనే విశ్వాసాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి , హెడ్మాస్టర్ గోపి. బత్తుల కృష్ణమూర్తి. శీను . వరప్రసాద్ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య .ఓరుగంటి రమేష్ బాబు , తుక్కాని మధుసూదన్ రెడ్డి , బేతం రామకృష్ణ, లంకమల్ల కొండలరావు, ఆవుల రవి, కొండాబత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాసరెడ్డి. సామకూర వెంకన్న, తూము వీరరాఘవులు, బరాజు సంపత్, , బచ్చు వెంకటరమణ, సింగం శ్రీధర్, , , మచ్చా నరసింహ రావు, వేముల విజయ్, కోలా శశికాంత్, , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు, విద్యార్డులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ అక్టోబర్ 24 ప్రజా గొంతుక వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో అర్హులైనటువంటి వారికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఏవో అంజనిదేవి వివిధ శాఖలఅధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం25అక్టోబర్2025

# రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని కాపాడండి.




ప్రజాగొంతుక. డెస్క్ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని కాపాడండి అని, ముఖ్యమంత్రి ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు వెంటనే చెల్లించండి అని మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ మురళి నాయక్ ని రేవా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ ప్రధాన కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్ గౌరవాధ్యక్షులు సోమ గోవర్ధన్ కలిసి కోరారు .వారు మాట్లాడుతూ 20 24 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు అందలేదని ,లీవ్ ఎన్ కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ, మొదలగు ఎలాంటి ప్రయోజనాలు అందకపోవడంతో మానసికక్షోభకు గురి అవుతున్నామని అన్నారు. పిల్లల పెళ్లిలకు, చదువులకు, ఇల్లు కట్టుకున్న అప్పులు ,బ్యాంకు ఈఎంఐ లు చెల్లించలేక కొంత మంది తీవ్ర మనోవేదనతో అసువులు బాషారు ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక 27 మంది చనిపోయారు. ప్రభుత్వ నెలకు కనీసం 15,000 కోట్ల నుండి 20 వేల కోట్ల వరకు అప్పులు తీసుకొచ్చి. అభివృద్ధి పేరుగా ఖర్చు చేస్తున్నది. ఉద్యోగులు 35, 40 సంవత్సరాల ప్రభుత్వానికి సేవ చేస్తే మాకు ఇచ్చే బహుమతి ఆత్మహత్యలు, ఏ ప్రభుత్వం అయినా ఉద్యోగుల క్షేమాన్ని మర్చిపోతే ప్రభుత్వానికి భవిష్యత్తులో ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది. మా మనోవేదన అర్థం చేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ బకాయిలు ఇప్పించండి అని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బకాయిల సాధన కమిటీ రేవా ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం పాలకపక్షం ప్రజా ప్రతినిధి అయినా శ్రీ మురళి నాయక్ ను కలిసి మాకు రావాల్సిన రిటైర్డ్ ఉద్యోగుల (బెనిఫిట్స్) ప్రయోజనాలు జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యుటీ ,పి ఆర్ సి ఏరియర్స్ మొదలగు బకాయిలు ఇప్పించి, ఎవరిమీద ఆధారపడకుండా జీవించేలా మా ఆత్మగౌరాన్ని కాపాడండి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మటి రవీందర్, చంద్రమౌళి, యోగేశ్వరరావు, నాగయ్య, రామయ్య, యాదగిరి, ఉమాదేవి, పద్మావతి, నిరంజన్ రెడ్డి, ఇమామ్, విజయకుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ నుండి శబరిమలకి అయ్యప్ప స్వాముల పాదయాత్ర.





జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించిన మాదిరి ప్రిథ్వీరాజ్, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం అక్టోబర్ 24.పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన అయ్యప్ప స్వాములు శుక్రవారం రోజు బీహెచ్ఈఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ పవిత్ర యాత్రకు మాదిరి ప్రిథ్వీరాజ్ అతిథిగా హాజరై జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారణ భక్తుని ఆధ్యాత్మిక ప్రస్థానంలో ఒక అత్యంత ముఖ్యమైన దశ. ఇది మనసుకు మానసిక ప్రశాంతతను, ఆత్మకు ఏకాగ్రతను ప్రసాదించి, భక్తి భావాన్ని మరింతగా బలపరుస్తుంది. అయ్యప్ప స్వామి ఉపదేశించే నియమం, నిష్ఠ, నియంత్రణ మన జీవన విధానంలో సాత్వికతను నింపుతాయి. ఈ యాత్ర భక్తుల్లో సేవాభావం, సహనశీలత, ఆత్మనిగ్రహం వంటి విలువలను పెంపొందించే ఒక దివ్యమైన అనుభూతి, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొని, స్వామి సన్నిధి నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. 'స్వామియే శరణం అయ్యప్ప' నినాదాలతో వాతావరణం భక్తి భావంతో నిండిపోయింది.



# ఆశా కార్యకర్తలకు క్షేత్రస్థాయి కార్యక్రమాలపై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 24 /భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆశా కార్యకర్తలకు క్షేత్రస్థాయి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డి.ఎం. అండ్ హెచ్.ఓ. డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ... మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా మూడు నెలలలోపు గర్భిణీ స్త్రీలందరినీ తప్పనిసరిగా నమోదు చేయాలని, వారిలో అధిక ప్రమాదం ఉన్న గర్భిణీలను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా చూడాలని ఆశా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కొత్త దంపతులు తాత్కాలిక మరియు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించేలా ప్రోత్సహించాలని సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు తాగించడం, ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే ఇచ్చేలా చూడాలని, అలాగే శిశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించేలా పర్యవేక్షించాలని ఆమె పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో మొత్తం 12 రకాల ఆరోగ్య సేవలను ప్రజలకు అందించేలా కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్, శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ సమావేశాలను సకాలంలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసంక్రమిత వ్యాధులుటీబీ , జాతీయ వెక్టార్ బార్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలపై కూడా వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధు వరుణ్, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ స్పందన, సిహెచ్ఓ సోమల మరియు డెమో సెక్షన్ సిబ్బంది శ్రీనివాసరావు, ఇ. రమాదేవి, డి. పరంగిని తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా నూతన సిపిఓగా రఘునందన్..

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా నూతన సిపిఓగా రఘునందన్..మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్పాటిఫై ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన రఘునందన్ పదోన్నతిపై కామారెడ్డి జిల్లాకు సిపిఓగా బదిలీ అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటుబుక్కులు అందజేశారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా ఉండాలన్నారు..మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్పాటిఫై ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన రఘునందన్ పదోన్నతిపై కామారెడ్డి జిల్లాకు సిపిఓగా బదిలీ అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటుబుక్కులు అందజేశారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా ఉండాలన్నారు..

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో అంగడాల నరేష్ శ్రీమతి ఝాన్సీ కుమారుడు గీత తమ్ముడు గగన్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన నరేష్ కి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు గగన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి



# మున్సిపల్ కార్మికులకు నెలకు 28 వేలరూపాయలవేతనంచెల్లించాలని

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వైరాలో మునిసిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపాలిటీ కార్మికులకు నెలకు 20 ఎనిమిది వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైరా మున్సిపాలిటీ మేనేజర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని టీ యు సి ఐ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవుల అశోక్ ఎలదండి బాబు సి వై పుల్లయ్య పర్స బద్రి నాగరాజుతదితరులు పాల్గొన్నారు.



# సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ అక్టోబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలోని శ్రీ సాయి జిన్నింగ్ మిల్ లో శుక్రవారం రోజున నూతనంగా పత్తి కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే పత్తిని అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. ఎనిమిది శాతం కంటే తక్కువ తేమ ఉన్న పట్టిన తీసుకువచ్చి 8110 రూపాయల మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవో శేఖర్ రెడ్డి మార్కెట్ చైర్మన్ బీమా నాయక్,తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డిఎ.ఓ అంజనీదేవివివిధ శాఖల అధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# గో హత్యలు చేస్తే కబర్దార్

జమ్మికుంట గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్ ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి / రాజుమొన్న జరిగిన సంఘటన గో మాతల ను కొంత మంది %వీ. × ఎ% గుండాలు తరలిస్తుంటే వాటికి అడ్డుకున్న గోరక్ష కార్యకర్తల పై జరిగిన దాడి విషయం పై మరియు గోశాల ఏర్పాటు కొరకు ఈ రోజు జమ్మికుంట %వీ=ా% గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయం పై జమ్మికుంట గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్ మాట్లాడుతూమన భారతీయ సంస్కృతిలో గోవును పవిత్రమైన జంతువుగా భావించి, "గోమాత"గా పూజిస్తారు. అయితే ఇటీవలి కాలంలో రాష్ట్రవ్యాప్తంగా గోహత్యలు పెరుగుతున్నాయి. ఇది మానవతా విలువలకు, సాంప్రదాయాలకు, మరియు జంతు సంరక్షణ చట్టాలకు విరుద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, జిల్లా స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకొని, ఇలా గో హత్యలు చేసే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని గోమాంస రవాణా, విక్రయం మరియు హత్యలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు నియమించవలసిందిగా మనవి. అలాగే గోశాలలు ఏర్పాటుచేసి గోశాలలకు తగిన ఆహారం, నీటి సదుపాయం కల్పించి, అవి సక్రమంగా నడిచేలా పర్యవేక్షణ చేయాలి. అని ఆయన అన్నారు గోహంతుకులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము మన ప్రాంతంలో ఇలా గో హత్యలు గాని గోవులను తరలించే వారిపైన తగిన చర్యలు తీసుకోవవలసిందిగా కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో ప్రభు,శ్రీనివాస్, అరవింద్, హరీష్, అంజి తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





### మునుగోడు నియోజక వర్గంలో పర్యటించనున్న

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మునుగోడు, మర్రిగూడ): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పర్యటన వివరాలు. చండూరు మండలం ఇ డికూడగ్రామం నుండి తేరేటిపల్లి వరకు 30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేస్తారు. తాసు గాని గూడెం వరకు 13 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు వెడల్పు, చండూరు పట్టణంలోని చిన్న కుంట చెరువును 2.90 కోట్ల రూపాయలతో సుందరీకరణ శంకుస్థాపన, 24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మర్రిగూడ ,నాంపల్లి రోడ్డు నుండి గుర్రంపోడు రోడ్డు వరకు నాలుగు వరుసల (ఫుట్ పాత్ లైట్ల సహా ),రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, అదేవిధంగా చండూర్ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. నాంపల్లి మండలం పసునూరు గ్రామం నుండి వెంకట పేట క్రాస్ రోడ్డు వరకు 25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు వెడల్పు శంకుస్థాపన, అదేవిధంగా నాంపల్లి మార్కెట్ యార్డ్ లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.

## రాచెరువు త్వరలో మినీ ట్యాంక్

### బండ్.. మాజీ మేయర్ అజయ్ కుమార్ యాదవ్





మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాచెరువు పై జరుగుతున్న అభివృద్ధి పనులను ముఖ్యంగా మార్నింగ్ వాకర్స్ లకు ట్రాక్ రోడ్లు పనులను ఈరోజు మార్నింగ్ వాకింగ్ లో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అజయ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి,బి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు కాలనీ యువకులు అధ్యక్షులు లతో కలిసి రాచెరువు పైన జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించడం జరిగినది. అనంతరం త్వరలోనే ఈ పనులు పూర్తి చేసి ఇటు అంబేద్కర్ నగర్, గౌతమ్ నగర్ కాలనీ, మెక్ డోల్ కాలనీ వాసులకు మార్నింగ్ వాక్ లకు చాలా అద్భుతంగా మినీ ట్యాంక్ బండ్ గా తయారవుతుంది అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బొమ్మ కళ్యాణ్ కుమార్, వెంకటేష్ యాదవ్, కిరణ్ కుమార్ రెడ్డి, సుమన్ నాయక్, జక్కపద్మరాములు, చీరాల నరసింహ, పులగండ్ల జంగారెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్లు హరినాథ్ రెడ్డి ,శివ యాదవ్ ,తోటకూర రవీందర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, పోగుల దిలీప్ రెడ్డి, జ్ఞానేశ్వర్ కాలనీల అధ్యక్షులు యువకులు మార్నింగ్ వాకర్లు తదితరులు పాల్గొన్నారు

## పాత్రికేయులు సామాజిక సేవకులు ఈర్ల సమ్మయ్య





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పాత్రికేయులు సామాజిక సేవకులని,పాత్రికేయ వృత్తి కత్తి మీద సాములాంటిదని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు.శుక్రవారం ఆయన ప్రముఖ సీనియర్ పాత్రికేయులు రావి కోటేశ్వరలింగం శ్రీరాంపూర్,జిలుకర రమేష్ మొట్లపల్లి ల ఇండ్లకు వెళ్లి వారిని పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని,బాగోగులను అడిగి తెలుసుకున్నారు.రావి కోటేశ్వరలింగం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.గత నాలుగు నెలలుగా వైద్యుల సూచన మేరకు ఇంటి వద్దనే ఉంటూ చికిత్స పొందుతున్నారు.బెడ్ రెస్ట్ తీసుకుంటున్నారు.అనారోగ్యం కారణంగా అతడు బయటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో ఈర్ల సమ్మయ్య కోటేశ్వరలింగం ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించారు.యోగక్షేమాలు,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అలాగే మరో ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు జిలుకర రమేష్ మొట్లపల్లి ను పరామర్శించారు.అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.రమేష్ కాలికి తీవ్ర గాయమై,ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సర్జరీ చేసుకున్న విషయం పాఠకులకు విధితమే.అతడు రెండు రోజుల క్రితం ఆస్పత్రి నుంచి డిశ్చార్జయి మొట్ల పెల్లిలోని తన ఇంటికి వచ్చాడు.విషయం తెలుసుకున్న ఈర్ల సమ్మయ్య శుక్రవారం మొట్లపల్లిలోని అతని నివాసాన్ని సందర్శించి,పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పాత్రికేయులు రావి కోటేశ్వరలింగం,జిలుకర రమేష్ లు త్వరగా కోలుకోవాలని ఈర్ల సమ్మయ్య ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి ఎంతో గొప్పదని,సమాజంలో మార్పు తీసుకురావడానికి రాత్రింబగళ్లు వారు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ఆయన వెంట ప్రముఖ కళాకారుడు పాల శంకర్ ఉన్నారు.

## పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటాం.కేఎల్ఆర్




మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు.. సమత ప్రకాష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పహాడీ షరీఫ్ లో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే, కేఎల్ఆర్ ఆదేశాల మేరకు.. నియోజకవర్గము మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్.. పహడి షరీఫ్ కి చేరుకొని.. భర్తను కోల్పోయిన నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ సయ్యద్ తపస్సు నీ పరామర్శించడం జరిగింది. పార్టీని నమ్ముకుని సేవలందించే ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే.. ప్రజల పార్టీ.. ప్రజా ప్రభుత్వం. నియోజకవర్గంలో ఎన్నో సేవలు అందించినటువంటి మహిళ జనరల్ సెక్రటరీ సయ్యద్ తపస్సు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేస్తూ.. కేఎల్ఆర్ ఆదేశాల మేరకు సయ్యద్ తపస్ ని పరామర్శించడం జరిగిందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..బడంపేట మున్సిపల్ అధ్యక్షురాలు అమృత నాయుడు మీర్పేట్ అధ్యక్షురాలు పద్మశ్రీ జలపల్లి అధ్యక్షురాలు నజీం సుల్తానా మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది



## మేలైన పచ్చి మేత పశు గ్రాసాల పాడితో ఆర్థికాభివృద్ధి

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలో చిలుకూరు నిదానపురం మడుపల్లి గ్రామాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు పశు వైద్య అధికారి ఉమా కుమారి ప్రారంభించి శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా పశు పోషకలనుద్దేశించి ముఖ్యంగా గ్రామాలలో సన్న కారు చిన్న కారు రైతులు తక్కువ పెట్టుబడితో పాడి పశువులను శాస్త్రీయ పద్ధతిలో మేలైన పశు గ్రాసాలతో మేపినట్లైతే అధిక పాల దిగుబడితో ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు కావున ప్రతి రైతు తమ పశువులకు వ్యాధి నిరోధక గాలికుంటు వ్యాధి రాకుండా పశు వైద్య సిబ్బందితో టీకాలు వేయించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో...




## బోనకల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు

### ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద శుక్రవారం సిపిఎం , రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అకాల వర్షాలు వలన పత్తి, పెసర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఈ వర్షాలు రైతుని కోలుకోలేని నష్టాన్ని కలిగించాయని ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ రమాదేవికి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో దొండపాటి నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల శ్రీనివాసరావు, బోయినపల్లి వీరబాబు, కొమ్మినేని నాగేశ్వరరావు, గుగులోతు పంతు, గుగులోతు నరేష్, ఉప్పర శ్రీను, బిల్లా విశ్వనాథం, దొండపాటి సత్యనారాయణ, నిమ్మతోట కాన, కుక్కల కోటేశ్వరరావు, నల్లమోతు నాగేశ్వరరావు, నల్లమోతు వాణి, ఏసుపోగు బాబు, పసుపులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్.



కష్టాల్లో ఉన్న వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): పేదింటిలో మెరిసిన ఆణిముత్యం"పారిశుద్ధ్య కార్మికురాలి కొడుకుకు ఎంబిబిఎస్ సీటు" కష్టాలలో వైద్య విద్యార్థి"స్పందించిన ఈ ఎల్ వి ఫౌండేషన్ ఆ వైద్య విద్యార్థి ఈద గిరికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఫౌండేషన్ చైర్ పర్సన్ భాస్కర్ సూచన మేరకు ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ శుక్రవారం మర్రిగూడ లో ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి మాట్లాడారు. ఆ విద్యార్థి తండ్రి అనారోగ్యంతో మృతి చెందడం తల్లి మర్రిగూడ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తేనే ఇల్లు గడుస్తుంది. చలించిపోయిన ఈ యల్ వి ఫౌండేషన్ తక్షణమే ఆ విద్యార్థి గిరికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఫౌండేషన్ నుండి ఎంబిబిఎస్ కు సహకరిస్తానని ఆ కుటుంబానికి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ హామీ ఇచ్చారు. అనంతరం ఆ విద్యార్థి మాట్లాడుతూ తన చదువుకు సహకరించిన ఫౌండేషన్ పేరు నిలబెడతానని ఆ విద్యార్థి తెలిపారు. విద్యార్థి తల్లి నరసమ్మ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల అవస్థలు చూసి చలించిన కొడాల అల్వాల్ రెడ్డి.

సొంత ఖర్చుతో రోడ్డు ఇరువైపులా శుభ్రపరుస్తూ మానవత్వం చాటుకున్న అల్వాల్..(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండలం, వట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని, ప్రాథమికోన్నత పాఠశాలకు, వెళ్లే విద్యార్థులు రోడ్డుకు ఇరువైపులా, చెట్లు, ముళ్లపొదలు, ఏపుగా పెరగడంతో, పాఠశాల ఆవరణలోకి విషసర్పాలు రావడం, ఆ రోడ్డు గుండా వాహనాలు వస్తే విద్యార్థులు పక్కకు జరిగే అవకాశం లేకపోవడంతో, వట్టిపల్లి గ్రామానికి చెందిన కుక్కల నరేష్ గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ లలో, ఆయా సోషల్ మీడియాలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందిని పోస్ట్ చెయ్యడంతో, సామాజిక సేవా దృక్పథం కలిగిన, నాయకులు కొడాల అల్వాల్ రెడ్డి స్పందించారు. వెంటనే అక్కడి పరిస్థితి తెలుసుకొని, వెంటనే రోడ్డు మరమత్తు పనులను చేపట్టారు. అల్వాల్ ను గ్రామస్తులు కొనియాడారు.మనసున్న మహారాజు అంటూ కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి











గండీడ్ అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే %% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గండీడ్ మండలంలోని పలు గ్రామాలకి చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ.24,02,784 విలువగల 'కళ్యాణ లక్ష్మి' మరియు 'షాదీ ముబారక్' చెక్కులను స్థానిక నాయకులు, అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం25అక్టోబర్2025

# రైతులకు ఇబ్బందులు లేకుండా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి, పిట్టలఎల్లయ్యపల్లి, హరిపురం గ్రామాల్లో సింగిల్ విండో %ఐ% ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, నిరంతర విద్యుత్తోపాటు దళారులను ఆశ్రయించి రైతులు మోసపోకుండా ఉండేందుకు వారు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటున్నామని, తమ ప్రభుత్వం ప్రజా పాలనకు ఇది నిదర్శనమన్నారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ధాన్యం కొనుగోలు డబ్బులు వెంటనే ఖాతాల్లో జమచేస్తారని, సన్న వడ్ల బోనస్ సైతం రైతులకు చెల్లింపు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి నానా అవస్థలు పడేవారన్నారు. కటింగ్ ల పేరుతో రైతులను దోచుకున్నారని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు పండించిన ప్రతీ పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులను దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు ధాన్యం అమ్మాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ మరియ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు రైతులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



11 లక్షల 36 వేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్. చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం శుక్రవారం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/24, మణుగూరు మండలంలో.కేంద్రంలో గల ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు 26 మంది లబ్ధిదారులకు 11లక్షల 36 వేల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే. మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే పాయం . గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి. సహాయ నిధి ద్వారా పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదల్లో సీఎం రేవంత్ రెడ్డి సహాయ నీది ఆపద్బాంధవునిల ఆదుకుంటుంది అని తెలిపారు. మానవత దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం మంజూరు చేస్తూనట్లు ఎమ్మెల్యే. పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుంది అని ఈ సందర్భంగా తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా మణుగూరు మండల కేంద్రంలో ప్రజా భవన్ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్. సహాయ నిధ కోసం నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , మాజీ సర్పంచ్ తాటి బిక్షం , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , అశ్వాపురం మండల నాయకులు ఓరుగంటి రమేష్ బాబు , విజయ్ , మండల ముఖ్య నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులులేకతోతెలంగాణసరిహద్దులలో హై ఎలెక్ట్

వెంకటాపురం అక్టోబర్ (24) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, మరియు వాజేడు మండలం ప్రాంతాలలో మావోయిస్టులు బందుకు పిలుపునివ్వడంతో దుకాణదారులు మరియు వ్యాపారస్తులు మావోయిస్టులు బందుకు మధ్యాహ్నం దాకా షాపులు మూసి ఉన్నారు. మావోయిస్టులని ఆపరేషన్ కగార్ ద్వారా తమ పార్టీ నాయకులను, సభ్యులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేయడాన్ని నిరసిస్తూ.. ఈ నెల 18 నుంచి 23 వరకు నిరసన వారాన్ని పాటించిన మావోయిస్టులు శుక్రవారం భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ ఒక లేఖ కూడా విడుదల చేశారు. ఒక వైపు బంద్ ను విజయవంతం చేయాలని మావోయిస్టులు విశ్వ ప్రయత్నాలు చేస్తుండగా.. మావోయిస్టుల బంద్ ను విచ్ఛిన్నం చేయడానికి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తెలంగాణా, ఆంధ్ర, ఛత్తీస్గఢ్ సరిహద్దులో హై అలెర్ట్ ప్రకటించి, పెద్ద ఎత్తున భద్రతా బలగాలు, పోలీసులు మోహరించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజా ప్రతినిధులను మైదాన ప్రాంతాలకు తరలి వెళ్లాలని పోలీసులు ఆదేశించినట్లు తెలిసింది. ఆంధ్రాలో చింతూర్ నుంచి భద్రాచలం వచ్చే వాహనాలను కూనవరం మీదుగా మళ్లించారు. ఈ మేరకు రహదారిని మూసివేశారు. ఏజెన్సీ గ్రామాలకు నైట్ సర్వీసులను ఆర్ టీ సి నిలిపివేసింది. మావోయిస్టు పార్టీ అంతం అయిపోయిందని పోలీసు అధికారులు ప్రకటిస్తున్న తరుణంలో.. బంద్ నాడు ఏదైనా విధ్వంసం సృష్టించి మావోయిస్టులు తమ ఉనికి కాపాడుకునే అవకాశం ఉందని కల్వర్టులు, సెల్ టవర్స్, ముఖ్యమైన ప్రాంతాలలో బాంబు స్క్వాడ్ ద్వారా తనిఖీలు చేపడుతున్నారు.







# బిజెపి కార్యకర్తను పరామర్శించిన డాక్టర్ వెన్న ఈశ్వరప్ప



గండీడ్ అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం గండీడ్ మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి కుడుముల రాజు వాళ్ళ నాన్న కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని డాక్టర్ వెన్న ఈశ్వరప్ప వారి ఇంటి దగ్గర వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. బిజెపి రాష్ట్ర నాయకులు ఏవి రాములు, గిరమోని శ్రీనివాస్, గండీడ్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మల్కయ్య, ఓ బి సి మోక్ష కన్వీనర్ విజయ్ కుమార్, బద్వేశ్వర్, సంగమేష్, మోహన్, మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు

## గత ప్రభుత్వం కక్ష సాధింపుల భాగంగా కోర్టుకు

# హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి ,రవి, కుమార్, బీరప్ప




మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గం లోని గత ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా అప్పటి అధికార పార్టీ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఆ టైంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీద బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు ధనగల్ల యాదగిరి, పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ,అలాగే కవిడే కుమార్, గందే విశ్వేశ్వర్ గుప్తా, ఆసర్ల బీరప్పపై అనవసరంగాకేసులు నమోదు చేయడం జరిగినది. ఆరోజు నమోదు చేసిన కేసులో భాగంగా ఈరోజు రంగారెడ్డి కోర్టులో హాజరు కావడంజరిగినది.



# శివన్న గూడెం లో ఉచిత పశు వైద్య శిబిరం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామంలో శుక్రవారం పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సురేందర్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 12 గేదెలు, 4 ఆవులకు చూడి పరీక్షలు, 9 గేదెలు, 6 ఆవులకు గర్భ కోశ సాధారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, పసి యోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# మాకు న్యాయం చేయండి సార్ సరస్వతిగూడా గ్రామస్తులు



సరస్వతిగూడ భూ సమస్యలపై కేఎల్ఆర్ తో భేటీ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సరస్వతిగూడలో నెలకొన్న భూ సమస్యలు తీర్చాలని ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన్ను కలిసి భూములపై ఉన్న వివాదాలను వివరించారు.ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రభుత్వ అధికారులతో రీ - సర్వే చేయించి ఇరువర్గాలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు కేఎల్ఆర్.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఐ కెపి సెంటర్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...కుందూరు జై వీర్ రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:24 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు మండలంలో పి ఏ సి ఎస్ చైర్మన్ మరియు డైరెక్టర్స్ నిర్వహించినటువంటి ఐకెపి(ఇందిరా క్రాంతి పథం)సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రైతులు,గ్రామ ప్రజలు,మండల యూత్ నాయకులు,మండల నాయకులు మరియు రెవెన్యూ అధికారులతో పాటు కలిసి ఐకెపి సెంటర్లు ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొన్నారు

# ముగిసిన క్రీడా పోటీలు .



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 24 అక్టోబర్ 2025. కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెన్నారావుపేట, నర్సంపేట. ఖానాపూర్ మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు మరియు ఆయా మండలాల యువజన సంఘాలు జయముఖి ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీలో , అక్టోబర్ 23 , 24 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహించి విజయవంతం చేయడం జరిగింది. అందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు ఆడటం, మేధాశక్తిని పెంచుకోవడం , మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం , ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని తెలియజేస్తూ ఈ యొక్క కబడ్డీ బాయ్స్ అశోక్ నగర్ యూత్ అసోసియేషన్ మరియు టగ్ ఆఫర్ మరియు అథ్లెటిక్స్ షటిల్ రన్నింగ్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్ మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా మేరా యువ భారత్ సూపరిండెంట్ భారత్ దేవి లాల్ , జయముకి ఇన్స్టిట్యూట్ టెక్నాలజికల్ సైన్స్ డీన్ అకాడమిక్ డాక్టర్ హమీద్ పాషా , ట్రెజరర్ శంకర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ వెంగళరావు , వేర్ ఆర్ యు భారత్ వాలంటరీ సురేష్ , గాలి బిక్షపతి, చెన్నారావుపేట , నర్సంపేట , ఖానాపూర్ యువజన సంఘాలు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



నేడు హైదరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారి ని కలిసినబీఆర్ఎస్వీ గద్వాల జిల్లా అధ్యక్షులు మాజ్ గారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారితో గురు కులాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, విద్యార్థుల సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల కోసం ఎల్లప్పుడు పాటు పడాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది .

–జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24,( ప్రజా గొంతుక):






# టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు కొల నువేణుగోపాల్ రెడ్డిజన్మదినవేడుకలు

ముఖ్యఅతిథిగా టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ,మునుగోడు): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాష్ట్ర నాయకులు కోలను వేణుగోపాల్ రెడ్డి బర్త్డే, నకిరకంటి గణేష్ వివాహ వేడుకలలో ముఖ్యఅతిథిగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ పాల్గొనడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కొల ను వేణుగోపాల్ రెడ్డి బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ,విద్యార్థుల స్కాలర్షిప్ , పిజ్ రియంబర్స్మెంట్ , గురుకుల వసతి గృహాలు ఎలాంటి సమస్యలున్న టీఎన్ఎస్ఎఫ్ ముందు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేష్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మురళి, గణేష్, జయేందర్, వినయ్, మంగి మహేష్, వర్కాల వెంకటేష్, చిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాటూరు వాటర్ ట్యాంక్ ను క్లీన్ చేయించిన పంచాయతీ సెక్రెటరీ..




సోషల్ మీడియాలో ప్రజా గొంతుక వార్తకు స్పందించిన అధికారులు.. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర రూరల్ మండలం పరిధిలోగల మాటూరు వాటర్ ట్యాంక్ లోకి కలుషిత నీరు ఎక్కించడం జరిగింది దీంతో ఆ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు సోషల్ మీడియాలో వాటర్ ట్యాంకు లో నీరు కలుషితం అవుతుందని వార్తను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వెంటనే స్పందించిన సెక్రటరీ తన సిబ్బందితో వాటర్ ట్యాంక్ ను బ్లీచింగ్తో క్లీన్ చేయించి వాటర్ సప్లై చేశారు. ఈ సందర్భంగా స్పందించిన అధికారులకు మాటూరు విద్యానగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# కీతవారిగూడెంను మండలం చేయాలని రిలే నిరాహార దీక్ష



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ప్రజా కళాకారుడు బాదే నరసయ్య మహిళలతో కలిసి శుక్రవారం రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన కీతవారిగూడెం గ్రామానికి 15 గ్రామపంచాయతీలు ఉండగా మండలం చేయటానికి అన్ని రకాల అర్హత ఉన్నదని మండలం చేస్తానని వాగ్దానం చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరిచిపోతున్నారని ఈ సమస్య పైన ప్రజా ఉద్యమాన్ని చేపడతారని గ్రామాలలో ధూమ్ ధామ్ ఆటపాట నిర్వహిస్తూ ప్రజల్ని ఏకం చేసి మండలం సాధనం కోసం పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్ రామ ఝాన్సీ లక్ష్మి బుర్రమ రాములమ్మ జానకి జ్యోతి తదితరులు పాల్గొన్నారు



# బోనకల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు

## ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ // బోనకల్ మండల ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద శుక్రవారం సిపిఎం , రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అకాల వర్షాలు వలన పత్తి, పెసర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఈ వర్షాలు రైతుని కోలుకోలేని నష్టాన్ని కలిగించాయని ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, సీసీఐ ద్వారా పట్టి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ రమాదేవికి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో దొండపాటి నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల శ్రీనివాసరావు, బోయినపల్లి వీరబాబు, కొమ్మినేని నాగేశ్వరరావు, గుగులోతు పంతు, గుగులోతు నరేష్, ఉప్పర శ్రీను, బిల్లా విశ్వనాథం, దొండపాటి సత్యనారాయణ, నిమ్మతోట కాన, కుక్కల కోటేశ్వరరావు, నల్లమోతు నాగేశ్వరరావు, నల్లమోతు వాణి, ఏసుపోగు బాబు, పసుపులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల సంరక్షణ పోస్టర్స్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా నూతన కల్ తహశీల్దార్ కార్యాలయంలో శ్రీనివాస రావు తాసిల్దారు ద్వారా పిల్లల సంరక్షణ బాల్యా వివాహాలు, చట్టబద్ధమైన దత్తత, పిల్లలపై లైంగిక వేధింపులు అంశాల సంబంధించిన అవగాహన పోస్టర్స్ నుఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రొటెషన్స్ ఆఫీసర్స్ విద్యాసాగర్ మీరా పాల్గొన్నారు.



# స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు లింగ నిర్ధారణ పై కఠిన చర్యలు.. డాక్టర్ వి.వాణిశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డా. ప్రసాద్ మెమోరియల్ లీలావతి నర్సింగ్ హెూమ్, శ్రీదేవీ హాస్పిటల్, రమ హాస్పిటల్లలో గల స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. రిజిస్టర్డ్ గైనకాలజిస్టులు మాత్రమే స్కాన్లు చేస్తున్నారా, గర్భిణీల వివరాలు రికార్డుల్లో, ఫారం ఎఫ్లో సరిగా నమోదు చేస్తున్నారా అని ధృవీకరించారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ చేయబడదు, ఇక్కడ ఆడ మగ అని చెప్పబడదు అనే బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,, లింగ నిర్ధారణ చట్టవిరుద్ధమని, దానిపై 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తారని హెచ్చరించారు. పుట్టబోయే పిల్లలు ఆడ అయినా మగ అయినా సమానమని, ఆడ పిల్లలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ఆడపిల్లలు వద్దు అనుకోవడం మహా పాపమని, అలాంటి దారుణ చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో డాక్టర్ లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 24 అక్టోబర్ 2025.చెన్నారావుపేట మండలం చిన్నారులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు.. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యుడు లలిత శంకర్ కోడలు వర్ష శ్రీ నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ అల్లుడు వర్షిత్ సాయి పంచె కట్టు వేడుక నెల్లికుదురు మండలంలోని అమూల్య గార్డెన్స్ లో జరిగిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అమీనాబాద్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి చిన్నారులని ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో వీరి వెంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి మిల్కూరి రవీందర్ రెడ్డి ఊరుగొండ కుమార్ స్వామి గోనె కుమారస్వామి గుండెబోయిన రమేష్ మురహరి రవి జన్ను స్వామి కదూరి చిన్నరాజన్న అమ్మ చిరంజీవి మురారి రఘు ఊరుగొండ రమేష్ బండి దిలీప్ షేక్ ఇమామ్ కదుదూరి రఘు దార రంజిత్ భూక్య రవి మురహరి విజయ్ నాంపల్లి అబ్బయ్య శీలం ప్రసాద్ అయిత రామ్మోహన్ ఊరుగొండ మార్కండేయ ఊరుకొండ శంకర్ మేడి సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## పుణ్యక్షేత్రాలు దర్శించుటకు ఆర్టిసి బస్సులను

# భక్తులు సద్వినియోగం చేసుకోండి



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ. కె. కృష్ణమూర్తి డిపో మేనేజరు– పరిగి.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: అరుణాచల గిరి ప్రదర్శన"చేయాలనుకునే భక్తులు మన పరిగి డిపో నుండి నవంబర్ 05.11.2025 బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన ప్రసిద్ధ,పవిత్ర అరుణాచలం పుణ్యక్షేత్రంలో "గిరి ప్రదర్శన"చేయాలనుకునే మన పరిగి మరియు వికారాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిగి డిపో వారు ఒక ప్రత్యేక,అధునాతన సూపర్ లగ్జరీ బస్సు నడపాలని నిర్ణయించారని డిపో మేనేజరు కృష్ణమూర్తి తెలిపారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ నవంబర్ 03.11.2025 సోమవారం సాయంత్రం 8 గంటలకు పరిగి నుండి బయలుదేరి తేదీ 04.11.2025 న ఆంధ్ర ప్రదేశ్ లోని కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శనం,వేలూరు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి(గోల్డెన్ టెంపుల్)దర్శనం అనంతరం 05.11.2025 న అరుణాచలం గిరి ప్రదక్షణ,దర్శనం పూర్తయిన తర్వాత 06.11.2025 రోజున తిరుగు ప్రయాణంలో శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనం చేసుకొని 06.11.2025 సాయంత్రం 3.00 గంటలకు పరిగి చేరుకుంటుందని సూచించారు. టిక్కెట్ ధర ఒక్కొక్కరికి పెద్దలకు 3600/- ,పిల్లలకు 2000/- రూపాయలు రిజర్వేషన్ ఛార్జ్ లు ఆధానంగా చెల్లించి టికెట్ బుక్ చేసుకోవాలని అన్నారు.అడ్వాన్స్ బుకింగ్,మరిన్ని వివరాలకు ఈ క్రింది చరవాణి 9490215648, 9440313917,7569065644నంబర్లు సంప్రదించగలరని పేర్కొన్నారు.కావున భక్తులందరూ ఈ పవిత్రమైన ఈ కార్తీక పౌర్ణమి రోజున అరుణాచలేశ్వరుడిని దర్శించి సకల సుఖాలు పొందవలసిందిగా మనస్ఫూర్తిగా కోరినారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం25అక్టోబర్2025

# ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





గండీడ్ అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి పరిగి ఎమ్మెల్యే %౭% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.రెడ్డిపల్లిలో 20 లక్షల రూపాయల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన ఆరోగ్య ఉపకేంద్ర భవనం నిర్మించనున్నాం.ఈ భవనం పూర్తయితే గ్రామ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు సులభంగా లభిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి నెంబర్ నరసింహారావు, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్,గ్రామ కార్యదర్శి శోభ, ఆశ వర్కర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు




-జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజా గొంతుక):కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడ్డ తెలంగాణ ప్రాం తానికి చెందిన బాధిత కుటుంబాల ను ప్రభుత్వం అన్ని విధాల ఆదు కుంటుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.శుక్రవారం ప్రమాద ఘటనా స్థలాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అధికా రులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్సు ప్రమాద ఘటనలో తెలంగా ణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారని, పదిమంది గాయాలతో బయటపడ్డారన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తు న్నామన్నారు. మృతి చెందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షలు, గాయపడ్డ వారికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారన్నారు. ఈ ప్రమాదం బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిం దని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు సుశిక్షకులైన డ్రైవర్లను నియమించుకునేలా, రవాణా శాఖ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. మృతుల వివరాలు:1. జె. ఫిలోమిన్ బేబీ (64)2. కిషోర్ (64)3. ప్రశాంత్ (32)4. ఆర్గా బందోపధ్యాయ (23)5. యువన్ శంకర్ రాజా (22)6. మేఘనాథ్ (25)7. ధాత్రి (27)8. అమృత్ కుమార్ (18)9. చందన మంగ (23)10. అనూష (22)11. గిరి రావు (48)12. కేనుగు దీపక్ కుమార్ (24)13. జి. రమేష్ 14. జి అనూష 15. మనిత16. కేశనాథ్ 17. సంధ్యారాణి 18. కర్రీ శ్రీనివాస రెడ్డి 19. పంచాల శివశంకర్ (ద్విచక్ర వాహనదారుడు) 20. బస్సు ప్రమాద ఘటనలో మృతి చెందిన ఒకరి పేరు తెలియాల్సి ఉంది. మంత్రిగారితోపాటు తెలంగాణ జెన్కో సిఎండి హరీష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య. ఆర్డీవో అలివేలు, ఉండవెల్లి ఎమ్మార్వో ప్రభాకర్, తదితరులున్నారు.

# కంజు పిట్టల పెంపకంతో అధిక లాభాలు. "సెర్ప్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్"




(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:24:: మద్దూరు న్యూస్:: రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యసాధనలో భాగంగా, రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ హైద్రాబాద్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి ఆదేశానుసారము, ప్రతి జిల్లాకు ఒక కంజు పిట్టల పెంపకం యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటూ, అన్ని జిల్లల నుండి గుర్తించిన కంజు పిట్టల పెంపకం లబ్ధిదారులకు రాష్ట్ర స్థాయిలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి, అందులో భాగంగా 40మందితో క్షేత్ర స్థాయి లో కంజు పిట్టల పెంపకం యూనిట్ చూడడానికి విచ్చేసినట్లు రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ సతీష్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కంజు పిట్టల పెంపకానికి మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని, తద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని అన్నారు. కంజుల మాంసం అత్యంత ఆరోగ్యకరమైనదంటు, రక్తహీనత,ఎలర్జీ వంటి నివారణకు కూడా ఉపయుక్తమన్నారు. డిపిఎం వాసుదేవ్ మాట్లాడుతూ, మార్కెట్ కు తగ్గట్టుగా కొత్త ఉపాధులను అంది పుచ్చుకోవాలి, ఈ యూనిట్ నిర్వాహకులకు మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా 6 శాతం వడ్డీకే రూ,3.00లక్షల రుణం అందుతుందన్నారు. ఇట్టి కేంద్రం నిర్వాహకులు మేనేజర్ బాదల్ మాట్లాడుతూ, ఇంక్యుబేటర్లో జాగ్రత్తలు, బ్రూడింగ్ లో జాగ్రత్తలు వివరిస్తూ, ఇక్కడి కంజులు ఢిల్లీ,చెన్నై,హైదరాబాద్ వంటి నగరాలకు నెలకు 6-7 టన్నుల మాంసం సప్లై చేస్తున్నట్లు తెలియజేశారు, నిర్వహణ మెలకువలు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు, జగదేవపూర్, అక్కన్నపేట ఏపిఎం ప్రకాశం, నర్సయ్య, సురేందర్, సీసీ చంద్రమౌళి, మహేందర్, సాయిలు కనకచంద్రం, వివిధ జిల్లాల నుండి ఈ యూనిట్ నెలకొల్పుటకు ఆసక్తి కలిగిన ఒక్కొక్క సభ్యులు పాల్గొన్నారు.

# సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న కరణం ప్రహ్లాద్ రావు



అంగరంగ వైభవంగా గ్రామాల్లో యాదవ సోదరుల సదర్ ఉత్సవాలు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామ యాదవ సోదరులు నిర్వహించిన సదర్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణుని వంశస్థులుగా యాదవ సమాజం సాంస్కృతిక వైభవాన్ని ప్రతిభింబించే ఈ ఉత్సవం, తెలంగాణ సాంస్కృతి సంపదకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. వారు గోవులను ఇంటి మహాలక్ష్మి గా పూజించడం అనేది చాలా గొప్ప విషయం.సమాజంలోని ప్రతి ఒక్కరిని పార్టీలకతీతంగా ఆత్మీయంగా కలిపే ఉత్సవాలలో సదరు ఉత్సవం ఒకటి ఇది ప్రజల యొక్క ఐక్యతను,సమగ్రతను పెంపొందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాడె మహిపాల్ ముదిరాజ్,ఎన్నికల కో కన్వీనర్ మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ వెంకటేష్,పుట్టపాడు గ్రామ బిజెపి సీనియర్ నాయకులు రిటైర్డ్ ఆర్మీ కృష్ణయ్య,తుల్జారం, మారుతి,మల్లేష్ యాదవ్,గ్రామ పెద్దలు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో శుభ్రత, పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి: జిల్లా పంచాయతీ అధికారి




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఐరుకుల్ల వీరేశం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలోని ఐ డి ఓ సి మీటింగ్ హాల్‌లో జిల్లా పంచాయతీ అధికారి అధ్యక్షతన బిల్ కలెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులతో శుభ్రారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టాక్స్ కలెక్షన్, సానిటేషన్, విజిబుల్ క్లీనెస్, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీనింగ్, సెగ్రిగేషన్ షెడ్ నిర్వహణ, ఫాగింగ్, సిటిజెన్ సర్వీసెస్, ట్రేడ్ లైసెన్సుల క్లియరెన్స్, తాగునీటి సమస్యలు, క్లోరినేషన్, రికార్డుల నవీకరణ, డి ఎస్ ఆర్ అప్ వినియోగం మరియు ప్యాడ్(జి) అమలుపై చర్చించారు.జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ, అధికారులు గ్రామస్థాయిలో శుభ్రత, వందశాతం పన్నుల వసూళ్ల మరియు ప్రజా సేవల అందజేతలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పై ఎజెండా అంశాల అమలులో ఏ విధమైన నిర్లక్ష్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారులు పెద్దపల్లి, మంథని, ఈఈ హౌసింగ్, ఈఈ మిషన్ భగీరథ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కబడ్డీలో ప్రతిభ చూపిన చందనను అభినందించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





మహమ్మదాబాద్ అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని సి.చందన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై గర్వకారణంగా నిలిచింది.ఎస్ఏఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో చందన అద్భుత ప్రతిభ కనబరచడంతో ఆమెకు జాతీయ జట్టులో చోటు దక్కింది.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే %౭% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు నంచర్ల పాఠశాలకు వెళ్లి విద్యార్థినిని అభినందించి, సన్మానించారు.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.ప్రభుత్వ పాఠశాలల్లో కూడా క్రీడల ప్రోత్సాహం పెరిగిందని ఇది నిదర్శనం అని తెలిపారు.అలాగే చందన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు మరియు దేశానికి గొప్ప పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలప్రచారంలో




తండు శ్రీనివాస్ యాదవ్ బెంజారపు రమేష్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 24)సూర్యాపేట: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తరఫున,ఓబీసీ విభాగం ఇంచార్జులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ భాగం రాష్ట్ర వైస్ చైర్మన్తండు శ్రీనివాస్ యాదవ్,టిపిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్బెంజారపు రమేష్ గౌడ్ బస్యూసుఫ్‌గూడ ప్రాంతానికి నియమించినట్లురాష్ట్ర ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామకంతో యూసుఫ్‌గూడ ప్రాంతంలో ఓబీసీ విభాగం కార్యకలాపాలు మరింత బలపడతాయని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని అన్నారు. గతంలో ఎన్నడు లేని అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా అభివృద్ధి చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.



# నూతన గృహప్రవేశానికి హాజరైన గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు

కొత్తపల్లి ఆంజనేయులు (అంజి)రియల్ ఎస్టేట్ గద్వాల జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు... -కే ఎన్ ఆర్ నరసింహ గద్వాల గారి నూతన గృహప్రవేశం -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజా గొంతుక):హైదరాబాద్,జీడిమెట్ల రాజీవ్ గాంధీ నగర్ లో గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం ఉపాధ్యక్షుడు కేఎన్ఆర్ నరసింహ నూతన గృహప్రవేశంలో పాల్గొన గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంగం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) మరియు రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు %౭% వారి మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్వామి నాయుడు, నెంబర్ నరసింహ, ప్రకాష్, యాపదిన్నె నరసింహ, వెంకటేష్, రామకృష్ణ, రఘు, ఎర్రమట్టి వీధి రాజు, మధు, రఘు, రామస్వామి, చింతలపేట పరుష, వీరేష్, సతీష్, కృష్ణమూర్తి, అబిద్ తదితరులు వున్నారు.

# మైనారిటీ యువతకు

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ.. జే.రంగారెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ, పార్సి, సిక్కు, జైన) యువతీ యువకులకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రొఫెషనల్, ఐటీ రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్డిసి) అనుబంధ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన సంస్థలు శిక్షణతో పాటు శిక్షణ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల సంస్థలు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఎన్ఎస్డిసి అనుబంధ ధృవపత్రం (తప్పనిసరి), మూడు సంవత్సరాల ఐటీ రిటర్నులు, ఆడిట్ నివేదికలు, శిక్షణ విజయగాథలు, ఉపాధి రికార్డులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, జిల్లాలో ఉన్న శిక్షణా కేంద్రాల వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రతిపాదనలు నవంబర్ 6, 2025 లోపు పెద్దపల్లి జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయానికి సమర్పించాలని జే.రంగారెడ్డి స్పష్టం చేశారు.




సంతాపం వ్యక్తం చేసిన – సరితమ్మ...

హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న వోల్వో బస్ కర్నూల్ వద్ద దగ్ధం అయిన సంఘటనపై జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..మృతులకు సరితమ్మ తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు..వారి కుటుంబాలకు తన సానుభూతి తెలిపారు..గాయపడ్డ వారికి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్క వర్క్ 24( ప్రజా గొంతుక):

# పశువుల దావకాన లేక రైతులం

## ఇబ్బంది పడుతున్నారు పెద్దపులి నాగారం రైతులు.

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామ రైతులు పశువుల దావకాన లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామ పరిసర ప్రాంతాల్లో పశువుల వైద్యశాల లేకపోవడంతో పశు వులకు వ్యాధులు వచ్చినప్పుడు చికిత్స చేయించేందుకు దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ,శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి సమీపంలో ఉన్న పెద్దపులి నాగారం గ్రామ రైతులు అధికంగా పశువుల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.పశువులకు వ్యాధులు వచ్చినప్పుడు సమీపంలోని చిన్న గోల్కొండ పశు వైద్యశాలకు వెళ్ళినా మీ ఊరు మా పరిధిలోకి రాదు అంటూ అక్కడి అధికారులు తిరస్కరిస్తున్నారని రైతులు తెలిపారు.దీంతో దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న దుబ్బచెర్ల పశువైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాల్సి వస్తోందని,రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇది చాలా ఇబ్బందిగా మారిందని వారు పేర్కొన్నారు.మా ఊరికి పశువుల దావకాన ఏర్పాటు చేస్తే గ్రామ రైతులకు ఎంతో ఉపశమనం లభిస్తుంది.అలాగే మా చుట్టుపక్కల ఉన్న పడమటి తండా,నందుపల్లి,చిన్న తండాల రైతులకు కూడా మేలు జరుగుతుంది అని పెద్దపులి నాగారం రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





# ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఊరడి లక్ష్మి నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్సని భీంరెడ్డి,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గు వేసి ప్రారంభించినారు.గత మూడు సంవత్సరాల క్రితం భర్త చనిపోయి తన చిన్న పిల్లలను పెట్టుకొని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్న ఆమెకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా తనకు ఇల్లు మంజూరు చేస్తామని గతంలో చెప్పడం జరిగింది అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ ఇవ్వడం జరిగింది. ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పథకాలు చేరుతున్నాయని పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేస్తూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం,డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య,నాగని ఎల్లయ్య, ఊరడి వెంకటయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,మిద్దె భీమయ్య,ఐలగారి కృష్ణయ్య,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానంలో అరుదైన రికార్డు

## సృష్టించిన సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో రంగాపూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్ 100వ సారి రక్తదానం చేసి అరుదైన రికార్డును నెలకొల్పారు. పెద్దపల్లి జిల్లాలో వంద సార్లు రక్తదానం చేసిన తొలి వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ గౌడ్‌ను పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ జి.కృష్ణ, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై లక్ష్మణ్‌రావు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు.రాజ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ 1998లో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో రక్తదానాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 2000లో బసంత్‌నగర్ ఎస్సైగా పనిచేసిన దాసరి భూమయ్య తమ గ్రామాన్ని దత్తత తీసుకుని చేసిన సేవా కార్యక్రమాలు తనలో ప్రజాసేవ పట్ల ఆసక్తిని రేకెత్తించాయని చెప్పారు. అప్పటి నుంచి పెద్దపల్లి మండలంలోని యువకులు, చిరంజీవి అభిమానులతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వందలాది మందికి రక్తదానం చేసినట్లు వివరించారు. తన మిత్రులు, పెద్దపల్లి చిరంజీవి అభిమానుల సహకారంతోనే వంద సార్లు రక్తదానం చేయగలిగానని, ఈ విజయాన్ని జిల్లా ప్రజలకు అంకితం చేస్తున్నానని గౌడ్ గర్వంగా తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇంతవరకు ఇలాంటి ఘనత సాధించిన వారు లేరని, ఈ రికార్డు తనకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, కలబోయిన నరేందర్, విజయ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కవిత శీర్షిక:-అమ్మ మాతృత్వం

ఈ విశ్వంలో అమ్మకు మించిన దైవం ఇంకొకటి లేదు. "!!

అమ్మ తన బిడ్డలను కోడి తన పిల్లలను రెక్కల కింద ఎలా కాపాడు కుంటుందో.

ప్రతి తల్లి బిడ్డలను కాపాడుకోవడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్నది

నవ మాసాలు బిడ్డ తల్లి గర్భగుడిలో నాట్యం చేసిన ఓదార్చుకునే గుణం అమ్మది.!!

తల్లి గర్భగుడి నుండి బాహ్య ప్రపంచంలోకి తమ బిడ్డ వచ్చినప్పుడు ఎంత పురిటి నొప్పులు ఉన్న.. తమ బిడ్డను చూసి ఆనంద పడుతుంది.!!

బాహ్య ప్రపంచంలోకి వచ్చిన తన బిడ్డను కమ్మని సుద్దులు చెబుతూ లాలి పాటలు పాడుతూ.. ఉయ్యాలలో ఊపుతూ.. నిద్రపుంచేది అమ్మ.!!

అమ్మపై అంతు చిక్కడంలేదు కవికి వర్ణించడం.!!

–కవిత రచన: బంట్రోతు రామాంజనేయులు ఎంఏ, ఎంఏ, బి.ఎడ్, సద్దలోనిపల్లి గ్రామం, మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా.



# గర్రెపల్లి మోడల్ స్కూల్

# విద్యార్థినుల విజయకేతనం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పాత్ర ప్రదర్శన (రోల్ ప్లే) పోటీలు%-%2025లో గర్రెపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థినులు శ్రావ్య, సహస్ర, కార్తిక, ప్రణతి, హర్షిత అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. విద్యార్థినుల సమన్వయం, అంశం మీద అవగాహన, సృజనాత్మకతను న్యాయనిర్ణేతలు ప్రశంసించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన వీరు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి ప్రకటించారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థినులను గైడ్ టీచర్లు మురళీధర్, కృష్ణకుమారిలతో కలిసి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్ అభినందించారు. విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రావీణ్యం చూపి పెద్దపల్లి జిల్లాకు గౌరవం తెచ్చిపెట్టాలని ఆమె ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థినుల కృషిని ప్రశంసించారు.



# ధాన్యం కొనుగోలు

# కేంద్రాల పరిశీలన.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:24:: మద్దూరు న్యూస్:: "సిద్దిపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి కే హైమావతి" ఆదేశాల మేరకు మండలంలోని మద్దూరు మరియు ధర్మారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా మూడు ఐకేపి కి సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరియు ఏడు పాక్స్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మొత్తం మండల వ్యాప్తంగా పది కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మండల తహశీల్దార్ తెలియజేశారు. కార్యక్రమంలో మద్దూరు మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

గండీడ్ అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం జంగం రెడ్డిపల్లి గ్రామంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలో 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం జంగం రెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం,



రెడ్డిపల్లి గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం నిర్మాణం కోసం భూమి పూజ, వెన్నచేడ్ మోడల్ స్కూల్లో ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పేదలు లబ్ధి పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో. పీసీసీ సభ్యులు నరసింహారావు,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,హౌసింగ్ డి ఈ పుష్పలత, సూపరిండెంట్ హరిచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, బిసి సెల్ అధ్యక్షులు శంకరయ్య,వెంకన్న గౌడ్, పులిందర్ రెడ్డి, కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఐమావతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోస్గి మొగులయ్య,వెంకటేష్, నర్సింలు, శ్రీనివాస్,తిరుపతిరెడ్డి, హనుమంతు,పాలమూరు ఆంజనేయులు,కృష్ణయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా

# దీపావళి లక్ష్మీ పూజలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం దీపావళి ముహూర్తం లో భాగంగా వేద పండితుచే లక్ష్మి పూజలు నిర్వహించడం జరిగింది.దీపావళి సందర్భంగా అనవాయితీలో భాగంగా దీపావళి లక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించి ధాన్యం కొనుగోలు ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు (శివ),డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్ ,నామాల శ్రీనివాస్, నాగబండి రవీందర్,తోటకూరి రమేష్ యాదవ్,ఎండీ భాష్మియా బంధ కుమార్,పర్శ సిద్దేశ్,వ్యాపారులు పజ్జూరి జయహరి,కనుగంటి ముత్తయ్య,మాశెట్టి వెంకన్న, మాశెట్టి అశోక్,బచ్చు రమేష్, గాదె శ్రీనివాస్,యంసని శ్రీనివాస్,ద్వారక బజాజ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,నాయకులు కరుణాకర్ రెడ్డి,రైతు సంఘం నాయకులు చందు నాయక్,మధు,హమాలీ సంఘం నాయకులు,రైతులు,ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం25అక్టోబర్2025

# వేమన రెడ్డి కాలనీలో నూతన వెల్ఫేర్ అసోసియేషన్కార్యాలయంఏర్పాటు



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 24 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్లోని వేమన రెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన వేమన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కార్పొరేటర్ దంపతులు మంజుల రఘునాథ్,రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన రెడ్డి కాలనీలో నూతనంగా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం కాలనీ వాసుల సమిష్టి కృషితో నిర్మాణం చేపట్టారని అభినందించారు. ఈ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశాలు, కాలనీ అభివృద్ధికి నివాసితుల సంక్షేమానికి ఈ నూతన కార్యాలయం కేంద్రంగా పనిచేయాలని ఆకాంక్షించారు..అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# జలమండలి అధికారులతో కార్పొరేటర్ ఉప్పలపాటి పర్యటన



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 24 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ మెయిన్ రోడ్డు నుండి ప్రగతి ఎన్ క్లేవ్ కాలనీ వరకు తలెత్తిన భూగర్భ డ్రైనేజ్ సమస్యను జలమండలి డిజిఎం నారాయణ తో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పొంగుతున్న మ్యాన్ హెూల్ ల వద్ద పునరుద్ధరణ పనులకు చేపడతామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ పనులు, మంచినీటి లీకేజీ పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని, సమస్యలను త్వరలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపూరి మండలంలోని దమ్మన్నపేట గ్రామ శివారిలో గల ఒక గొర్రెల పారం లో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో దాడి చేయగా పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి పై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి 33వేల రెండు వందల రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు నిందితుల వివరాలు.ఎండి షఫీద్దీన్ అన్నందాసు శ్రీనివాస్, ఒడ్నాల మల్లేశం ,అక్కినపల్లి సంపత్సాక శేఖర్, పెంచాల శ్రీనివాస్ గుండా సురేష్, ముస్కు దుర్గయ్య మాదాసు కృష్ణ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.జూదం ఆడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గర్భిణీ స్త్రీ కి సకాలంలో ఏబి నెగిటివ్ రక్తాన్ని అందజేసిన కానిస్టేబుల్ ముకుందం శేఖర్



ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుకామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మానస గర్భిణీ స్త్రీ కి అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి సకాలంలో ఏపీ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఏబీ నెగిటివ్ రక్తం చాలా తక్కువ మందిలో మాత్రమే ఉంటుందని ఈ రక్తం కావలసి వచ్చినప్పుడు సకాలంలో దొరకక ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గర్భిణీ స్త్రీ ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు వచ్చిన కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు అభినందనలు తెలియజేశారు.రక్త దాతలు మానవత్వానికి ప్రతీకలని ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా ఎంతోమంది రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు.

# ఉత్తమ సేవ అవార్డు పొందిన కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 24 అక్టోబర్ 2025.మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్సై రాజ్ కుమార్ ఉత్తమ సేవ అవార్డు పొందారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ , ప్రజా సమస్యలను తెలుసుకుంటూ , శాంతి భద్రతలను ఎల్లవేళలా కాపాడుతూ , ప్రజలందరికీ ఫ్రెండ్లీ పోలీస్ లాగా తనదైన శైలిలో ఉంటున్నారు. శాంతి , భద్రత , ప్రజాసేవ విలువలకు ప్రతీకగా నిలుస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారు. ఇలాగే ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా , ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడాలని పలువురు పెద్దలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పాము కాటుతో యువ విద్యార్థిని అక్షిత మృతి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం రూపునారాయణపేట గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని అక్షిత (18) దీపావళి సెలవుల సందర్భంగా ఇంటికి వచ్చి ఉండగా శుక్రవారం మధ్యాహ్నం పాము కాటుకు గురై ప్రాణాలు కోల్పోయింది. సమాచారం ప్రకారం అక్షిత ఇంట్లో పనులతో బిజీగా ఉన్న సమయంలో పాము కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ప్రత్యామ్నాయ చికిత్సలు చేసి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే మార్గమధ్యంలోనే ఆమె పరిస్థితి విషమించి మృతి చెందారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపిస్తున్నారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదం నింపింది.



# చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రజా గొంతుక న్యూస్ శు క్రవారం అక్టోబర్/24 మణుగూరు మండలంలో చెందిన పెట్లేజర్ షాప్. వ్యాపారి పచ్చిపులుసు నరేష్ కుమార్ కుమార్తె ఓణీల ఫంక్షన్ కు శుక్రవారం హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ యువజన కార్యదర్శి కుంజా సూర్య. సూర్య రాకతో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సూర్యకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గొంది రాధ, పొనుగోటి చందద్రావు,అచ్చా నవీన్,చందా వరప్రసాద్, సతీష్, రాసమల్ల నాగరాజు, రహీం, మనోజ్ కుమార్, ప్రవీణ్, కుర్రం వీరన్న, సాయి, హర్ష తదితరులు పాల్గొన్నారు..

# మహిళా భద్రత మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన.





జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ శు క్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గొల్లపెల్లిలో కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగిన భరోసా కార్యక్రమంలో భాగంగా సుజాత, విద్యార్థుల ఉద్దేశించి ఏదైనా అన్యాయానికి గురైనప్పుడు బాధపడకుండా గోల్డెన్ సర్కిల్ స్టార్ ఫర్ ఫియర్ మంకీ మైండ్ థెరపీల ద్వారా ఒత్తిడి నుంచి బయటపడచ్చని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని హితబోధ చేశారు. ఇదే కార్యక్రమంలో షీటీమ్స్ నుండి వచ్చిన పూజిత మేడం మాట్లాడుతూ విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి అవగాహన కలిగించారు అంతేకాకుండా గత నెల రోజులుగా జగిత్యాల గొల్లపెల్లి మండలంలో అమ్మాయిలపై జరుగుతున్న సంఘటనలను ఉదాహరణలుగా చెప్పారు. ఇదే కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి వచ్చిన ట్రైనర్ శ్రీనివాస్ విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని దానికోసం కష్టపడాలని అంతేకాకుండా డ్రగ్స్ కు అలవాటు అయిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలను 1908 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని అంతేకాకుండా విద్యార్థులు జీవిత లక్ష్యాలు సాధించే విధంగా అనేక ప్రేరణ కలిగించే నిజ జీవిత సంఘటనను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య, స్టూడెంట్ కౌన్సిలర్ రాంప్రసాద్,కళాశాల అధ్యాపకులు ప్రసాద్ రాజు తిరుపతి బాలరాజు నాగలక్ష్మి శ్రీనివాస్ రత్నాకర్, సంతోష్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# జస్టిస్ బీ.ఆర్. గవాయిపై జరిగిన దాడికి నిరనసగా



జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ ఆత్మగౌరవం కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధ మని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు స్పష్టం చేశారు. ఆత్మగౌరవ విషయంలో రాజీపడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో సమానమని అభిప్రాయపడ్డారు. శు క్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి దేశంలోని దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని, ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై, రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని వీరు అన్నారు. జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్, 01,న హైదరాబాద్ లో దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని రద్దు చేయాలని, కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ మాదిగ, జిల్లా కార్యదర్శి సాంగేపు ముత్తు, ఉమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపూ దివాకర్, మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు..

# ఆడబిడ్డ పెళ్లికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం. ఎన్.ఆర్.ఐ ఇప్ప నిషికాంత్ రెడ్డి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:24:: మద్దూరు న్యూస్:: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, మర్మాముల గ్రామానికి చెందిన సుంకోజు రాములు కుమార్తె శ్రీవాణి వివాహానికి, అదే గ్రామానికి చెందిన ఎన్.ఆర్.ఐ ఇప్ప నిషికాంత్ రెడ్డి శుక్రవారం ఆడబిడ్డ తండ్రిని కలిసి వారి ఇంటికి వెళ్లి 10,000 (పదివేల రూపాయలను) తన వంతు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సహాయం చెయ్యడమే తన లక్ష్యమని అన్నారు. అదేవిధంగా సుందరగిరి సత్యనారాయణ గౌడ్ 2000 (రెండు వేల రూపాయలను) ఆ కుటుంబానికి అందజేశారు. అనంతరం ఆడబిడ్డ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్మాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నూతన మద్యం పాలసి(2025-2027).

ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్నూతన మద్యం దుకాణాల(%ూ4 ంష్ట్రశీజూ%) లైసెన్సదారుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ 23.10.2025 తో ముగిసింది.కామారెడ్డి జిల్లాలో మొత్తం మద్యం దుకాణాలు49కామారెడ్డి జిల్లా మొత్తం దరఖాస్తులు-1502 స్టేషన్ ల వారీగా దరఖాస్తులు కామారెడ్డి -15మద్యం దుకాణాలకు 467దరఖాస్తులుదోమకొండ ు08 మద్యం దుకాణాలకు 317 దరఖాస్తులు.ఎల్లారెడ్డి ు07 మద్యం దుకాణాలకు 236దరఖాస్తులుబాన్స్వాడ ు09మద్యం దుకాణాలకు 249దరఖాస్తులు.బిచుకుందా ు10మద్యం దుకాణాలకు 233దరఖాస్తులు వచ్చాయి. 27.10.2025 ఉదయం 11.00 గంటలకు రేణుకా దేవి కళ్యాణ మండపం , సిరిసిల్ల రోడ్, కామారెడ్డి . నందు గౌరవ జిల్లా కలెక్టర్ కామారెడ్డి గారిచే డ్రా పద్ధతిలో లైసెన్సేదారుల ఎంపిక జరుగుతుంది. ఎంపిక కాబడిన లైసెన్సుధారులు అదే రోజు 1/6 వ వంతు లైసెన్స్ ఫీజు ను రేణుకా దేవి కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన బ్యాంకు కౌంటర్ లో కట్టవలెను. దరఖాస్తుధారులకు ముఖ్య గమనిక 27.10.2025 నాడు ఉదయం 9.30 గంటలకు తమ హాల్ టికెట్ తో రేణుకా దేవి కళ్యాణ మండపం చేరుకోవలెనుసెలఫోన్ లోపలికి అనుమతించబడదు.

ఇట్లు
బి .హనుమంత రావు
ఎక్సైజ్ సూపరింటెండెంట్,కామారెడ్డి .

# గోరక్షకులపై దాడిదుర్మార్గం



బిజెపి జిల్లా నాయకులు వి.నరేష్ యాదవ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- గోవుల అక్రమ రవాణాను అడ్డుకుంటున్న గోరక్షకులపై దాడులకు పాల్పడడం దుర్మార్గమని,హెయమైన ఈ చర్యను పాల్పడిన దుండగులను వెంటనే చట్ట ప్రకారంగా శిక్షించాలని బిజెపి జిల్లా నాయకులు వి.నరేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నయాని ఆరోపించారు. పోలీసులపై రౌడీ షీటర్ల దాడికి పాల్పడడం ఇందుకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో ఎంఐఎం ఆగడాలు మితిమీరిపోతున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో గోహంతకుల ఆగడాలు శృతి మించి పోతున్నాయని హిందువులని లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. గోవులను తరలించే వారి సమాచారం ఇస్తున్న పోలీసులు పట్టించుకోకపోవడంతోనే గోరక్షకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను పై కాల్పులకు పాల్పడిన వ్యక్తిని అతని అనుచరులనుపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# యాదవ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/ ప్రతినిధి/ రాజు కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్. సాగని కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యాదవులు అధిక సంఖ్యలో గెలవాలని జెడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు వార్డ్ నెంబర్లు గెలవాలని కోరుకుంటూ ఇటువంటి సభలు ఇంకా ముందు కూడా మనము కొనసాగితామని మాట్లాడారు నిర్వహించిన యాదవుల రాజకీయ శిక్షణ శిబిరంలొ అధిక సంఖ్యలో పాల్గొన్న యాదవ సోదర.. సోదరీమణులు ఈ కార్యక్రమంలో యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్ ఉపాధ్యక్షులు మారవెన రాజయ్య యాదవ్ జిల్లా అధ్యక్షులు గొర్ల కొమురయ్య యాదవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దుండ రాజయ్య యాదవ్ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బండి మల్లయ్య యాదవ్ బూస అంజయ్య యాదవ్ కటిక రెడీ బుచ్చన్న యాదవ్ మానకొండూరు మండల అధ్యక్షులు నల్లేగీ కొమురయ్య యాదవ్ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు ఆవుల మల్లేష్ యాదవ్ శంకరపట్నం మండల అధ్యక్షులు గొర్ల కొమురయ్య యాదవ్ నాయకులు కేశవైన రవీందర్ యాదవ్ జంగ జైపాల్ యాదవ్ జింక రాజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తకు ఆపదలో అండగా మాస పేట

## మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి పరామర్శించారు.జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,నక్క వాని గూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొయ్యడ శ్రీనివాస్ తండ్రి కొయ్యడ బాలరాజు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాని మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి పరామర్శించి ,మనోధైర్యాన్ని నింపి, నేనున్నానని భరోసా ఇచ్చి క్వింటాల్ బియ్యం సాయం గా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, తన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబాన్ని ఆపదలో ఆదుకుంటానని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఓ బి సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు, కామెడీ అమృత రెడ్డి, అరుకల శ్రీనివాస్ ,గుండెని శ్రీనివాస్, ఎలగందుల బాలరాజు, తదితరులు, పాల్గొన్నారు.



# పశువులను కాపాడుకోవడం మన బాధ్యత..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని,పశువులను కాపాడుకోవడం మన బాధ్యత అని బచ్చన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం నాగప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండలం, ఆలింపూర్ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆవులకు,గేదెలకు సుమారు 230 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ15వ తేదీ నుంచి వచ్చే నెల 14 వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నాగ ప్రసాద్ ,విజయ డైరీ చైర్మన్ యు ఉపేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఎండి నజీరుద్దీన్ ,ఎం శ్రీధర్ బాబు, గోపాల మిత్రులు,వై ఆంజనేయులు గ్రామ రైతులు సిహెచ్ రాజిరెడ్డి ,సంతోష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.



# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



ప్రజా గొంతుక/చేర్యాల మండల వీరన్నపేట గ్రామంలో మహేశ్వరీ పత్తి మిల్లు లో కొనుగోలు కేంద్రానీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్న సీసీఐ అధికారి హమీత్ , వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ రవి కుమార్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని నేరుగా సి సి ఐ కి పత్తి నీ విక్రయించి కనీస మద్దతు ధర 8110రూ”పొందగలరు.దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వంచే లైసెన్సు పొందిన వ్యాపారస్తులకు మాత్రమే పత్తిని అమ్మలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ జీవన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, రామ్ రెడ్డి, లింగమూర్తి, భాను ప్రకాశ్ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, మిల్లు యజమానులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మోహన్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

ప్రజా గొంతుక చేర్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగరం మోహన్ రెడ్డి మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న అన్నారు. వారి స్వగృహంలో పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ కొమ్మురవి, కౌన్సిలర్ యాదగిరి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రాజశేఖర్, విలేజ్ ప్రెసిడెంట్ డేవిడ్, బొజ్జ నరహరి, గణేష్ ,నాని ,యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో ఘనంగా సదర్ ఉత్సవాలు....




శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 24 (ప్రజాగొంతుక) : హైదరాబాద్ లో సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర శాసనసభ్యులు, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సదర్ ఒక భావోద్వేగ కార్యక్రమం అని, మన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమానికి భాగ్యనగర చరిత్రలో ప్రత్యేక గుర్తింపు ఉందని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భాగ్యనగర్ ఉస్తాదులు, ఫైల్మాన్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెదక్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి

## అధికారుల సమీక్షలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు




ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 24)అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్శుక్రవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, పంచాయతీరాజ్, నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరపర, శ్రీ సంక్షేమ, పారిశ్రామిక, ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి శాఖల, గృహ నిర్మాణ, విద్యుత్, మున్సిపాలిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నాను అన్నారు. నూతన పిహెచ్సి, సబ్ సెంటర్ల నిర్మాణం జరగాలన్నారు. రామాయంపేట హాస్పిటల్ కు నూతన డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు .